## సమస్యలపై మంత్రికి వినతి

జైపూర్, జూలై 28 : తెలంగాణ ఆదివాసీ నాయక్‌పోడ్ హక్కుల పరిరక్షణ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి, సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు, జైపూర్ మండలానికి చెందిన గంజి రాజన్న నేతృత్వంలో సమస్యలను విన్నవించారు. గిరిజన జనాభా ఉన్న జిల్లాల్లో గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేయబోయే కుల గణనలో నాయక్‌పోడ్ తెగలను గోండుల్లో కలుపకుండా ప్రత్యేకంగా జనాభా గణన చేసి, సీరియల్ నంబర్ కేటాయించాలని కోరారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, రాజకీయంగా తమ తెగకు చెందిన వారు చట్టసభల్లో ఉండేలా నామినేటెట్ పదవులు కేటాయించాలని పేర్కొన్నారు. వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులుడు గండం పోచన్న, ఆదివాసీ గిరిజన కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

కౌటాల, జూలై 28 : పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం వారు మాట్లాడారు. జిల్లా నాయకులు నగేశ్, మండల కమిటీ నాయకులు ప్రకాశ్, శంకర్, నాని, శంకర్, గణపతి, బనిత్, అన్ని జీపీల సిబ్బంది పాల్గొన్నారు..

## గోదావరిలో మృతదేహం లభ్యం

మంచిర్యాల అర్బన్, జూలై 28 : మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాలకు చెందిన ధరణి పద్మ (45) నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని గోదావరిలో శవమై తేలింది. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పద్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ నెల 25న తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, శనివారం సాయంత్రం గోదావరిలో ఓ మృతదేహం కొట్టుకువచ్చిందని పలువురు జాలర్లు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి, బయటకు తీసే ప్రయత్నం చేయగా, ప్రవాహం పెరగడం, చీకటి కావడంతో వెలికితీత సాధ్యపడలేదు. ఆదివారం ఉదయం జాలర్ల సాయంతో గాలించగా, సీతారాంపల్లి పంప్‌హౌస్ సమీపంలో మృతదేహాన్ని బయటకు తీశారు. ఆధారాల ప్రకారం పద్మగా గుర్తించారు. మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఐటీడీఏ పీవోకు అన్ని అధికారాలివ్వాలి

జైనూర్, జూలై 28 : ఏజెన్సీ పరిధిలోని సివిల్ కేసులతో పాటు, అన్ని కేసులను పరిష్కరించే శాశ్వత అధికారాలను ఐటీడీఏ పీవోకే కల్పించాలని ఆదివాసీ సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనక యాదవరావ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీవోకే కేటాయించడం వల్ల సమసలు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. ఆగస్టు 9న జైనూర్‌లో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సిర్పూర్(యూ), తిర్యాణి, లింగాపుర్ మండలాల ఆదివాసులు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. నాయకులు మెస్రం అంబాజి, శేషు నారాయణ, మెస్రం రాహుల్, దుందే రావు పేర్కొన్నారు.

## రైతులకు పరిహారం అందించాలి

పెంచికల్‌పేట్, జూలై 28 : ప్రాణహిత బ్యాక్‌వాటర్‌తో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని అంబేద్కర్ యువజన సంఘం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు, మొర్లిగూడ యువకుడు కోట సతీశ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని జిల్లెడ, మొర్లిగూడ గ్రామాలకు తాగునీరు, రోడ్డు సమస్య ప్రధానంగా ఉన్నాయని విన్నవించారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతోపాటు పలు మండలాల ఆదివాసీ సంఘాల నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జైపూర్, జూలై 28 : జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి నర్వ బస్టాండ్ సమీపంలో ఆదివారం ఆర్టీసీ బస్సు, బైకు ఎదురెదురుగా ఢీకొట్టుకోగా, ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్టీపీపీ పవర్‌మేక్ కంపెనీలో పనిచేస్తున్న రాజేశ్ టౌన్‌షిప్‌లో నివాసముంటున్నాడు. తన బంధువు ఆకాశ్‌తో కలిసి మంచిర్యాల నుంచి బైక్‌పై జైపూర్ వస్తున్నాడు. నర్వ బస్టాండ్ సమీపంలో రోడ్‌క్రాస్ చేస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. అప్రమత్తమై ముందే బైకు పై నుంచి దూకడంతో ఇద్దరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

**వాంకిడిలో ఒకరికి..**

వాంకిడి, జూలై 28 : మండలంలోని గోయోగాం సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన బహదూర్ సింగ్(35)కు గాయాలయ్యాయి. బహదూర్ సింగ్ ఉపాధి కోసం వాంకిడి మండలానికి వచ్చి, పారీలు(టార్పలిన్లు) విక్రయిస్తున్నాడు. వాంకిడి నుంచి మహారాష్ట్రలోని లక్కట్‌కోటకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్తున్న లారీ గోయోగాం సమీపంలో ఢీ కొట్టింది. బహదూర్ సింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

కోటపల్లి, జూలై 28 : మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కోటపల్లి మండలం రాపనపల్లి సమీపంలోని అంతర్రాష్ట్ర వంతెన వద్ద ఆదివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి వస్తున్న ప్రతీ వాహనాన్ని, ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## జన్నారం మండలవాసికి స్వర్ణ నంది అవార్డు

జన్నారం, జూలై 28 : మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన మంచిర్యాల జిల్లా బంజారా అధ్యక్షుడు బాదావత్ శ్రీనివాస్‌నాయక్, ఆదివారం హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గాన సభలో అత్యున్నత స్వర్ణ నంది సేవారత్న అవార్డు అందుకున్నారు. రాష్ట్ర అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, సినీ ప్రముఖులు సురేశ్, శివిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీశ్ చేతులమీదుగా ప్రధానం చేశారు. ఆయనను పలువురు బంజారా నాయకులు అభిందించారు.

## యువకులు సన్మార్గంలో నడువాలి

కెరమెరి, జూలై 28 : ఆదివాసీ యువత తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, సన్మార్గంలో నడువాలని అమాల్‌రాజ్ సూచించారు. జోడేఘాట్‌లో ఆదివారం ఆదివాసీ యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. సెల్వీన్‌రాజ్, శిక్షకులు బాలరాజ్, కరుణాకర్, స్థానిక నాయకులు ఆత్రం లక్ష్మణ్‌రావ్, పెందోర్ రాజేశ్వర్, జోడేఘాట్ మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ దుందేరావ్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

దహెగాం, జూలై 28 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల కేంద్రానికి చెందిన గౌతురి తారాబాయి ఇల్లు శనివారం రాత్రి కూలిపోయింది. గోడలు తడిసి, కూలినట్లు బాధితురాలు తెలిపారు. ఆదుకోవాలని తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

## కరపత్రాల విడుదల

కాసిపేట, జూలై 28 : వచ్చే నెల 9న జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల కరపత్రాలను మండలంలోని సోమగూడెంలో ఆదివారం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ మల్లేశ్ నాయక్, రాష్ట్ర కో కన్వినర్లు అజ్మీరా తిరుపతి నాయక్, జాదవ్ గజానంద్, బానోత్ సరోజ బాయ్ ఆధ్వర్యంలో విడుదల చేవారు. బానోత్ శంకర్, బానోతు రాజు, భూక్యా కుమార్, అజ్మీరా దేవ్ సింగ్, నగావత్ కిషన్, పున్నం తిరుపతి పాల్గొన్నారు.

## అడ్‌హక్ కమిటీ

లక్షెట్టిపేట, జూలై 28 : ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక లక్షెట్టిపేట మండల అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వినర్‌గా ఆవునూరి సుగుణాకర్, కోకన్వీనర్‌గా పురోత్తుల ప్రవీణ్, సభ్యులుగా రాపెల్లి రాజేశ్, సొల్లి అంజన్న, ఆవునూరి మురళి, మాలేం రాజేశ్, దుర్గం రాములు, కాళ్ల కమలాకర్ ఎన్నికయ్యారు.

వాంకిడి : పాఠశాలలో అధికారులతో మొక్క నాటుతున్న పీఏఎంసీ వైర్మన్ జబోరే పెంటు

దహెగాం : మొక్కలు నాటుతున్న ఎంపీడీవో, ఎస్ఐ

పెంచికల్‌పేట్ : చేడువాయి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు

# మొక్కలతో జీవవైవిధ్యం

- వనమహోత్సవ కార్యక్రమంలో అధికారులు

వాంకిడి, జూలై 28 : మొక్కలు పర్యావరణాన్ని రక్షించి, జీవ వైవిధ్యాన్ని పెంచుతాయని వాంకిడి పీఏఎంసీ చైర్మన్ జబోరే పెంటు పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎంపీడీవో నర్సింహ్లాఖాన్, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీవో ఖాజాఅజీజొద్దీన్‌తో కలసి మొక్కలు నాటారు. పాఠశాలల్లో విరివిగా మొక్కలు నాటాలని, వాటి ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించవచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐకేపీ ఏపీఎం మహేశ్, ఈజీఎస్ ఏపీవో శ్రావణ్, సీసీలు విఠల్, భీంరావ్, వేణు, వీవోలు, వీవో సంఘం మహిళాలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 29 : మండలంలోని చింతలమానేపల్లి, డబ్బా, బాలాజీ అనుకోడ, రవీంద్రనగర్1,2 గ్రామ పంచాయతీల్లో అధికారులతో కలిసి ఎంపీడీవో కోట ప్రసాద్ మొక్కలు నాటారు. కర్జెల్లి అటవీ రేంజ్ పరిధి కర్జెల్లి బీట్‌లో అటవీశాఖ అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గోవర్ధన్ సింగ్, ఈసీ అనిల్, అటవీశాఖ అధికారులు మోహన్, సూర్యనారాయణ, కార్యదర్శులు ఆఫీస్ అలీ, విజయ్, సురేశ్, ఇస్తరి, అటవీశాఖ, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, జూలై 28 : చేడువాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎంపీడీవో ఆల్బర్ట్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత అందరిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో సుధాకర్, డీఆర్వో ప్రభాకర్, ఎఫ్ఎస్‌వో జగన్మోహన్, ఏపీవో సతీశ్, నాయకులు శ్రీనివాస్, ఎస్ఆర్ఈజీఎస్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌటాల, జూలై 28 : కౌటాలలోని మినీ స్టేడియంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి డిప్యూటీ రేంజర్ బానేశ్ మొక్కలు నాటారు. తలోడి గ్రామంలో ఎంపీడీవో ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహేందర్ రెడ్డి, ఎఫ్‌బీవో ప్రభాకర్, ఈసీ సంతోష్, కార్యదర్శి కవిత, సీవో శ్రీకాంత్, కారోబార్ రమణాచారి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దహెగాం, జూలై 28 : మండలంలోని కల్వాడలో అధికారులతో కలిసి ఎంపీడీవో రాజేందర్, ఎస్ఐ కందూరి రాజు మొక్కలను నాటారు. ముందుగా గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. దహెగాం కేజీబీవీలో కూడా మొక్కలు నాటారు. ఎస్ఎస్వో రమేశ్, కార్యదర్శి ప్రణీత్‌బాబు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జూలై 28 : ప్రపంచ పకృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి పిల్లల ఉద్యానవనంలో సామాజిక సేవకులు నక్కి, గజెల్లి మోహన్ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని సూచించారు.

తిర్యాణి,జూలై 28 : తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అటవీ శాఖ అధికారి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ శ్రీదేవి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గిన్నెదరి ఇన్‌చార్జి రేంజర్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బుర్ర రాజ్యలక్ష్మి, డిప్యూటీ రేంజ్ అధికారి సంతోష్, మర్రిగూడ ఎఫ్ఎస్‌వో మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, జూలై 28 : మండలంలోని గంగాపూర్ శివారులో గల కేజీబీవీలో విద్యార్థులతో కలిసి రెబ్బెన ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రీధరచారి, ఎంపీడీవో శంకరమ్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపీవో రామ్మోహన్, సెక్షన్ అఫీసర్లు కొమ్ములు, రవీందర్, బీట్ అధికారులు స్వాతి, శ్రీలత పాల్గొన్నారు.

కెరమెరి, జూలై 28 : మండలంలోని మోడీ, హట్టి ఆశ్రమ పాఠశాలల్లో ఎంపీడీవో మహ్మద్ అమ్జద్‌పాషా, ఎఫ్ఆర్వో సయ్యద్ మజారొద్దీన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోతీరాం, మాజీ జడ్పీటీసీ ఆత్రం లక్ష్మణ్‌రావ్, ఏపీవో మలయ్య తదితరులు పాల్గొన్నారు.

జైనూర్, జూలై 28 : మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో, మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో మొక్కలను నాటరు. అధికారి నగేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెగ్యులరైజ్ చేయాలి

మంచిర్యాల అర్బన్, జూలై 28 : ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో ఆదివారం వారు మాట్లాడారు దేవన బోయిన బాపు యాదవ్, కలందర్, మహేందర్, డాక్టర్ జానపాటి శరత్ బాబు పాల్గొన్నారు.

**ఏఐటీయూసీ కమిటీ..**

ఏఐటీయూసీ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మేకల దాసు, అధ్యక్షుడిగా జీ రాజు, ప్రధాన కార్యదర్శిగా దేవనబోయిన బాపుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం మధుబాబు, వైస్ ప్రెసిడెంట్లుగా రాజ్ కుమార్, ధనలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా జాడి కళావతి, వేల్పుల అప్పర, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా శివ, కీర్తి, సుమన్, మురళి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ప్రవళికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్లంబర్స్ అసోసియేషన్ బంద్‌కు పిలుపు

సీసీసీ నస్పూర్/శ్రీరాంపూర్, జూలై 28 : ఈ నెల 29 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మంచిర్యాల ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొట్టల మల్లేశ్ తెలిపారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ప్లంబర్ అసోసియేషన్ సభ్యత్వం లేకుండా ప్లంబర్లు పనిచేయవద్దని, బుక్ రేట్ ప్రకారం మేస్త్రీ, వర్కర్లు లేబర్ కార్డులు కలిగి ఉండాలన్నారు. గృహ నిర్మాణ యజమానులు, ప్లంబర్ షాపు యజమానులు, భవన నిర్మాణ సంఘ కార్మికులు, బిల్డర్స్ సహకరించి, విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి తోకల అంజయ్య, నూతి వెంకటేశ్వర చారి, మాజిద్, శేర్ల కనకరాజు, నిమ్మల శ్రీనివాస్, జునుగురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

సీసీసీ నస్పూర్, జూలై 27 : అనారోగ్యంతో బాధపడుతున్న నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు విద్యానగర్‌కు చెందిన బుద్దె గట్టమ్మకు మంజూరైన రూ.75వేల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆదివారం అందజేశారు. హైదరాబాద్‌లో ఆపరేషన్ ఖర్చుల కోసం స్థానిక వార్డు ఇన్‌చార్జి పడాల సంజీవ్‌గౌడ్‌ను కుటుంబ సభ్యులు కలిశారు. ఈ విషయాన్ని ఆయన ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం నుంచి ఎల్‌వోసీ మంజూరు చేయించారు.

## గనులను సింగరేణికే కేటాయించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 28 : బొగ్గు గనులను వేలం లేకుండా సింగరేణికే కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే సింగరేణి పరిరక్షణ పాదయాత్ర పోస్టర్‌ను ఆదివారం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొడిసెల కార్తిక్, జే రాజేందర్, కృష్ణమాచారి తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వేమనపల్లి, జూలై 28 : నీల్వాయిలో గ్రామంలో ఆదివారం 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాబీర్ పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆపదలో ఉన్నవారికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాలి మధు, కో ఆప్షన్ మాజీ సభ్యుడు పూర్ణచందర్‌రెడ్డి, ఒడిల రాజన్న, మాజీ ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, పురుషోత్తం, రాంచందర్, పున్నం, కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

## జయప్రదం చేయాలి

దండేపల్లి, జూలై 28 : ఆగస్టు 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పద్మల్‌పురి కాకో వైర్మన్ కుడిమెత సోము, తుడుందెబ్బ అధ్యక్షుడు కనక జంగు, రాయిసెంటర్ అధ్యక్షుడు పెందూర్ శ్రీనివాస్, ఆదివాసీ సంఘం నాయకురాలు రాజేశ్వరి, సంఘ నాయకులు బాపు, ఎల్లయ్య, జలపతి, రమేశ్ పాల్గొన్నారు.

## బలోపేతం చేయాలి

శ్రీరాంపూర్, జూలై 28 : గ్రామ, పట్టణస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు కే శంకర్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీరాంపూర్, సింఘూపూర్ జనరల్ బాడీ సమావేశంలో సింగాపూర్ శ్రీరాంపూర్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పూజారి రామన్న, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి మహేశ్, కోశాధికారిగా కూన సాయికిరణ్‌ను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణ్, ఏఐటీయూసీ మేకల దాసు, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, నగేశ్, పట్టణ సహాయ కార్యదర్శి బొడ్డు లక్ష్మణ్, నాయకులు వంశీ, రాజయ్య, సదానందం, లింగమూర్తి పాల్గొన్నారు.

## అడవిపంది దాడిలో గాయాలు

హాజీపూర్, జూలై 28 : మండలంలోని రాపల్లి గ్రామ శివారులోని పత్తి చేనులో రైతు సింగం చిన్నయ్యపై అడవి పంది దాడిచేయడంతో గాయాలయ్యాయి. వర్షాల నేపథ్యంలో మొక్కలను పరిశీలించేందుకు వెళ్లగా, ఒక్కసారిగా పంది దాడి చేసింది. చిన్నయ్య అరవడంతో పక్క చేలలో ఉన్న రైతులు పరుగెత్తుకు వచ్చి, పందిని తరిమికొట్టారు. చిన్నయ్యను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## ఉర్సు నిర్వహణకు సాయం

కాసిపేట(తాండూర్), జూలై 28 : తాండూర్ మండలంలో దర్గా వద్ద 31 నుంచి ఆగస్టు 1వ వరకు నిర్వహించనున్న ఉర్సు కార్యక్రమాలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ రూ.25వేలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎండీ ఈసా, ఎండీ ఇద్రిస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీల్, అత్తర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగమే ప్రమాదానికి కారణం

కౌటాల, జూలై 28 : ముత్తంపేట గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన తక్కల్లపల్లి అంజన్న మృతదేహాన్ని సిర్పూర్ మార్చురీలో ఆదివారం ఎస్ఐ మధూకర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. అతివేగంగా, అజాగ్రత్తగా కారు నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. అంజన్న తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## జిల్లా అధ్యక్షుడిగా సుమన్

కాసిపేట, జూలై 28 : మాలమహానాడు మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షుడిగా కాసిపేటకు చెందిన పిట్టల సుమన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ నియామక పత్రం అందించారు. మాల మహానాడు బలోపేతంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సుమన్ తెలిపారు.

మంచిర్యాల అర్బన్ : అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

# ఘనంగా ఆషాఢ బోనాలు

మంచిర్యాల అర్బన్/హాజీపూర్/కౌటాల/భీమారం/చింతలమానేపల్లి/మందమర్రి/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/కాసిపేట/జైపూర్/జన్నారం/రెబ్బెన/లక్షెట్టిపేట, జూలై 28 : జిల్లాలో ఆదివారం ఆషాఢమాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో గల మడెలయ్య ఆలయంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురే ఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు బోనాలతో శోభయాత్రగా తరలివచ్చారు. ఎల్ఐసీ కాలనీలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతరలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని, అమ్మవారికి పూజలు చేశారు. మహిళలు బోనాలతో తరలివచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. హాజీపూర్ మండలం టీకన్నపల్లెలో చెరువు వద్ద రజకులు మడేలయ్య విగ్రహానికి పూజలు చేశారు. ముల్కల్లలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగాదేవి బోనాలు నిర్వహించారు. బోనాలతో గోదావరి తీరంలోని గంగాదేవి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. కౌటాల మండలం విర్డండిలో పోచమ్మకు బోనాలు సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీలో చుక్కల పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. తరతరాల నుంచి వస్తున్న ఆచారంలో భాగంగా యేటా పూజలు చేసుకుంటున్నట్లు వారు తెలిపారు. కాలనీవాసులు కోట రవి, అనపర్తి రాజారాం, దయానంద్, జిండి దేవదాస్, యాదవ్, జందేవ్, శారద, సుశీల, సావిత్రి, శివాజీ, జనార్దన్, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో బారెగూడ నుంచి ఆలయం వరకు గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధి బురదగూడెం సమీపంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. స్థానిక కేకే1 సీఎస్‌పీ రోడ్డు కాలనీలోని శ్రీనిలయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు బోనాలు ఎత్తుకొని పోతరాజుల నృత్యాలు, డప్పుచప్పుళ్లతో అమ్మవా రి విగ్రహాన్ని ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అర్చకులు సతీశ్ భవాని మంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మె ల్యే నల్లాల ఓదెలు, జడ్పీ మాజీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పూజలు చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్, పలు కాలనీల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కాసిపేట మండలం సోమగూడెం (కే)లో పోచమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి, బోనాలు సమర్పించారు. పట్నాల కార్యక్రమం నిర్వహించారు. తాజా మాజీ సర్పం చ్ సపాట్ శంకర్, భోగె సతీశ్, మర్రి సంతో ష్, పత్తిపాక మొగిలి, తోడేటి కృష్ణ, బూడిది రమేశ్, దాగం రాయలింగు, మేరుగు తిరుపతి, చింతాజీ సత్తయ్య, భూక్యా చందూలాల్, సభావత్ రాజుగ, భూక్యా విజయ నాయక్, సభావత్ రాయమల్లు, దాగం దేవాజ్, పెంటపర్తి ప్రశాంత్, మంతెన రమేశ్, మల్యాల సంప